## ప్రఖ్యాత కథా రచయిత శ్రీ చాసో సమర్పిస్తున్న మినీ కథల పరంపర




"దాసుగారు అంటే.... మీరేనా?" అని అడిగాడు ఒకాయన.

"అవును! కూర్చోండి" అనగానే ముగ్గురు వ్యక్తులు సోఫా మీద కూర్చున్నారు.

"మేము విశాఖపట్నంనుంచివచ్చాము. మీరు కథ బాగా చెబుతారట కదండి!"

"ఇందులో నాదేముంది. ఆ భక్త మహాశయుల అభిమానం" అన్నాడు గోదావరి నదిలాగా పొంగిపోతూ.

"పెండ్లి సందర్భంగా మీచేత కథ చెప్పించుకోవాలని వచ్చాము" అని విన్నవించుకున్నాడు మరొక వ్యక్తి.

"నేను కథకు వెయ్యి న్నూటపదహార్లు తీసుకుంటానండి ఖర్చులుమీవే" అన్నాడు మొహమాటం లేకుండా.

'అమ్మో' అని అందరూ ఆశ్చర్యపోయారు.

అందులో ఒకడు తేరుకొని "ఆడపెండ్లి తరపు వాళ్ళముండి. అంత భరాయించలేము. అసలే ఖర్చుతో ఉన్నాము", అని ప్రతిమాలాడు.

"బేరాలేమీలేవు సార్. మీకు ఇంకా చాలా తక్కువ. స్టేట్స్‌కు వెళితే రెండు వేలు తీసుకుంటాను.

"మీరు స్టేట్స్ కూడా వెడతారా?" అన్నారు ఆశ్చర్యంగా.

"ఒరిస్సా, బీహారు, బెంగాలు, ఉత్తరాది రాష్ట్రాలు నెలకు సగం రోజులు నాకు బుకింగ్స్ ఉంటాయి. ఇప్పుడు సీజను కదా ఫషునుంచి నెలాఖరుదాకా ప్రోగ్రామ్స్ సెట్ చేశాను. బహుశా ఈ నెలలో మీకు వీలుండకపోవచ్చు." అన్నాడు గర్వంగా హరిదాసు.

"మీరు ఒప్పుకుంటారనే మేము ఇంత దూరం వచ్చాము. కాదనకండి"

"టైము సర్దుబాటు జరుగుతుందిగాని, ఫీజు మాత్రం తగ్గదు."

"మా వొక్కరికి కాస్త తగించండి" అని అడిగాడు మరొకడు.

"ఇలా అందరికీ తగ్గిస్తే నేను బతికినట్టే" అన్నాడు. చుట్టూ బీరువాలు. సోఫాలు చాలా ఖరీదైనవి వున్నాయి. ఒక్కసారి ఇల్లు కలియచూస్తూ.

"అయితే కన్‌సెషన్ లేదంటారా?" ఆఖరి అస్త్రంగా వేశాడు.

"దైవసన్నిధిలో 'హరికథ' చెప్పేటప్పుడే పైసా తగ్గలేదు." అన్నాడు నవ్వుతూ.

"అయితే వస్తామండీ. పదవ తారీకున రాత్రికి మీరు కథ చెప్పవలసి ఉంటుంది. ఈ శుభలేఖ మీ దగ్గర వుంచుకొని పెండ్లి కూడా రండి", అని ముగ్గురూ లేచి వెళ్ళిపోయారు.

శుభలేఖ తీసి చూశారు హరిదాసుగారు. ఈ క్రింద వివరాలు చూసి దిగ్భ్రాంతుడయ్యాడు.

ఆదాయపు పన్నుశాఖ

పేరు : రామకృష్ణ. వృత్తి: హరిదాసు.

నెలసరి ఆదాయం : 20,000.

సంవత్సరమునకు కట్టవలసిన ఆదాయపు పన్ను : 50,000.




— తులసీరాం




## ఏం చేస్తున్నావు వదినా?

ఆఁ. ఏం లేదమ్మా - రా. ఏం పొద్దున్నే వచ్చావు? సాధారణంగా పిల్చింది అమ్మ. ఏమీ లేదమ్మా. కొంచెం కాఫీ పొడి యిప్పిస్తే. సాయంత్రం మా ఆయన ఆఫీసు నుంచి వచ్చేటప్పుడు తెస్తారు. తిరిగిచ్చేస్తాను.

"మా యింట్లోనూ కొంచెమే వుంది. సాయంత్రం యివ్వాలి మరి."

"యిస్తానమ్మా. భలేవారే. ఏంటోగాని పొద్దు పొడవక ముందే మెళుకువవస్తుంది. లేవగానే కాఫీ తాగాలి. కాఫీ అయ్యాక ఆ పనీ. ఈ పనీ ఒహటే హడావుడి. పిల్ల